## జె జె ఎం ద్వారా త్రాగునీటికి శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే పార్థసారథి.

**ఆదోని మే 15 ప్రభాతవార్త:**



జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా త్రాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి గారు తెలియజేశారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ ఆదోని మరియు మంత్రాలయం ప్రజలకు చాలా పెద్ద శుభవార్త అని తెలిపారు. ఎందుకంటే పులికనుమ ప్రాజెక్టు ద్వారా కేంద్ర ప్రభుత్వం జేజేయం నిధుల ద్వారా దాదాపు 583 కోట్ల తో శాశ్వత త్రాగునీటి సమస్యకు పరిష్కారం లభించిందని తెలిపారు. నేను ఎమ్మెల్యే అయిన తరవాత త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం ఎంతో మంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నాయకులను, నేతల్ని కలసి వినతి పత్రాలు అందజేటం ద్వారా ఈరోజు ఇంతటి పెద్ద భారీ ప్రాజెక్ట్ మన అదోనీ మరియు వెనుకబడ్డ ప్రాంతం మంత్రాలయం నియోజక వర్గానికి వచ్చిందని తెలిపారు. ఇప్పటికే దీనికి సంబంధించిన తొలి అడుగులు పూర్తి అయ్యాయని తొందర్లోనే ప్రతి గ్రామానికీ జేజేమ్ కింద వాటర్ బ్యాంక్ మరియు తద్వారా ఇంటికికి కొళాయి ఇచ్చే మంచినీరు సరఫరా చేసి, నీటి కొరత అనేది కనబడకుండా చేస్తామని తెలియజేశారు. కర్నూలు జిల్లాలో నే ఇది అతిపెద్ద నీటి ప్రాజెక్టు గా ఉండబోతుందని 0.56 టీఎంసీ ల నీటిని త్రాగునీటి కోరకు ఉపయోగించి ప్రజలకు అందిస్తామని అన్నారు. ఈ ప్రాజెక్టు ఆదోని కి ఇచ్చినందున ఎమ్మెల్యే పార్థసారథి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ఇంచార్జి ఆడగుచు కృష్ణమ్మ టిడిపి యువ నాయకులు భూపాల్ చౌదరి బిజెపి నాయకులు విట్టా రమేష్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైలంలో తెలంగాణా మద్యం పట్టివేత..!

**శ్రీశైలంప్రాజేక్టు, మే15, ప్రభాతవార్త**

నంద్యాల జిల్లా శ్రీశైలం మండలం శ్రీశైలక్షేత్రంలో ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పేక్టర్ జి. ప్రసాదరావు ఆధ్వర్యంలో జరిగిన వాహన తనిఖీల్లో ఆర్‌టిసి బస్సులో 50 మద్యం సిసాలు దోరికినట్లు సిఐ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంకు చెందిన కోర్ర మోతిలాల్ అనే వ్యక్తి సుండిపెంట నుండి మధ్య సిసాలు తీసుకోని వస్తుండగా సోదాల్లో చిక్కినట్లు తెలిపారు. అతనిని అదుపులోకి తీసుకొని మధ్యం స్వాదీనం చేసుకోని అతనిపై కేసు నమొదు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ఒకటవ పట్టణ సిబ్బంది రఘునాధుడు, బాలకృష్ణ, బలోజినాయక్, నానునాయక్, వెంకటనారాయణలు పాల్గోన్నారు. ఈ సందర్భంగా సిఐ ప్రసాదరావు మాట్లడుతూ క్షేత్రపరిదిలో దేవదాయ దర్మదాయ చట్టంను అతిక్రమించితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు పోలిస్ వారికి సహకరించి ఎటువంటి సమాచారం తెలిసిన సహకారించాలని తెలిపారు.



## పోలీసులపై హెచ్ఆర్సీలో.. ఫిర్యాదు..!

- కర్నూలు రూరల్ పోలీసులు రియల్టర్ తో కలిసి వేధిస్తున్నాడని కంప్లైంట్
- తమ అనుభవంలోని 12 ఎకరాల పొలం కాజేసేందుకు కుట్ర .. అంటున్న బాధితులు
- పోలీసులు కొట్టడం, తిట్టడమే కాక, తప్పుడు కేసులు బనాయించారంటూ ఆవేదన




**కర్నూలు, ప్రభాతవార్త :**



కర్నూలు రూరల్ పోలీసులపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ లో ఫిర్యాదు చేశారు.. పోలీసులు అధికార దుర్వినియోగం చేస్తూ.. ఒక రియల్టర్ తో కలిసి తమ పొలం కాజేసేందుకు, తమను నానా హింసలు పెడుతున్నారని బాధితులు వాపోతున్నారు.. ఇప్పటికే తమను గ్రామం వదిలి వెళ్ళేలా చేశారని.. తమను దుర్మార్గంగా హింసించారని.. 9వ తరగతి పదవ తరగతి చదివే పిల్లలను తప్పుడు కేసులతో జైలుకు పంపడంతో పాటు.. ఆ పిల్లలపై రౌడీషీట్లు తెరిచారంటున్నారు..! తమకు న్యాయం జరగకపోతే ఆత్మహత్యలే శరణ్యమని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కర్నూలు రూరల్ పోలీసులు, కల్లూరు రెవెన్యూ అధికారులు, ఉలిందకొండ రెవెన్యూ ఉద్యోగులపై గురువారం రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు వారు మీడియాతో మాట్లాడుతూ... కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామానికి చెందిన బోయ నాగన్న కుటుంబానికి అదే గ్రామంలోని సర్వే నెంబర్ 651లో 12 ఎకరాల భూమి ఉంది. వారి పూర్వీకుల నుండి సాగు చేసుకుంటు న్నారు. ఆ భూమి పూర్తిగా చుక్కల భూమి అయినందున ఇప్పటి వరకు సాగుబడి అడంగల్ లో గాని, పట్టా పాస్ పుస్తకాలు గానీ, ఆన్లైన్లో గాని వారి పేర్లు నమోదు చేయలేదు. ఆ భూమి తో పాటు చుట్టు పక్కల ఉన్న భూములు కూడా చాలావరకు చుక్కల భూములే. కర్నూల్ నగరానికి చెందిన పెద్ద వ్యాపారవేత రియల్ ఎస్టేట్ అధినేత ఆ భూములను తక్కువ ధరకు కొనుగోలు చేయాలని ప్రయత్నించగా... రైతులు ఎవరూ కూడా అమ్మమని చెప్పారు. దీంతో ఆయన కారులతో కలిసి ఉలిందకొండ పోలీస్ స్టేషన్ కు పిలిపించి ఆ భూములు ప్రభుత్వానికి చెందిన చుక్కల భూములు కావున, మీరు వాటిని సాగు చేసుకునే హక్కు లేదని బెదిరించారని బాధితులు వివరించారు. కొందరు రైతులు భయపడి ఒప్పుకోవడంతో ఆ రైతుల పేర్లను ఆన్లైన్లో ఎక్కించి వాటిని రియాల్టర్ కు అమ్మడం జరిగిందన్నారు. అయితే భూమిని దైవంగా నమ్ముకుని ఆ భూమి పైనే. బ్రతుకుతున్న తాము సదరు భూములను అమ్మేది లేదని తేల్చి చెప్పామన్నారు. దీంతో తమపై కక్ష కట్టి ఉలిందకొండ పోలీసులు అమానుషంగా ప్రవర్తించి మాపై తప్పుడు కేసులు బనాయిం చడం జరిగిందన్నారు. అంతేకాకుండా తమ పిల్లలు మైనర్ తీరకముందే వారిపై రౌడీషీట్లు ఓపెన్ చేశారన్నారు. మరొకసారి అటెంప్ట్ మర్డర్ కేస్ కింద జైలుకు పంపారన్నారు. నిత్యం పోలీస్ స్టేషన్ పిలిపించి మమ్ములను చిత్రహింసలు పెట్టినందున తమ పిల్లలు బడికి దూరమై బ్రతకాల్సి న పరిస్థితి ఏర్పడిందన్నారు. అయినా సరే తాము ఆ భూమిని విడవకపోవడంతో ఉలిందకొండ పోలీసులు తమను ఊర్లో నుంచి వెళ్ళగొట్టడం జరిగిందన్నారు. అదే క్రమంలో రెండు రోజుల క్రితం కర్నూలు నగరంలోని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయానికి పిలిపించి తమను దుర్భాషలాడటంతో పాటు కొట్టారని బాధితులు వారి ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంలో హ్యూమన్ రైట్స్ కమిషన్ విచారణ జరిపి పోలీసులపై చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు. కాగా ఈ మధ్యకాలంలో సివిల్ పంచాయతీలలో పోలీసుల పాత్ర అధికంగా ఉందని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో తాజా సంఘటన పై ప్రజలు, ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు దృష్టి సారించారు. ఈ విషయంపై ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సి న అవసరం పోలీస్ శాఖపై ఉంది.

## పేరు గృహావసరాలకు.. కొళాయి కనెక్షన్.. వ్యాపార అవసరాలకు..!

- మున్సిపాల్టీ ఆదాయానికి గండి
- అధికారులు గుర్తించినవి కేవలం 230
- మున్సిపల్ ఆదాయానికి ఫిట్టర్లు గండికొడుతున్నారా..?

**నంద్యాల మున్సిపాల్టీలో రోజుకో అవినీతి బాగోతం బయటపడుతున్నది. స్పందించేవారు లేకపోవడంతో విచ్చలవిడిగా దోచుకుంటూ మున్సిపాల్టీ ఆదాయానికి గండికొడుతున్నారు. తాజాగా ఒక ఫిట్టర్ అవకాశాన్ని ఆసరగా చేసుకుని కలిసివచ్చిన అదృష్టంతో నూతన తరహా దోపిడీకి తలుపులు తెరిచారు. వార్డులో నూతన పైపులైను ఏర్పాటుచేయడంతో ఆనందపడాలో, బాధపడాలో తెలియని పరిస్థితి వార్డు ప్రజల్లో నెలకొంది. మంచినీటి కొళాయి కనెక్షన్ కట్ కావడంతో వార్డు ప్రజలు అయోమయానికి గురయ్యారు. గత పదేళ్లలో అధికారులు, ఫిట్టర్ల దోపిడీ కథలు తెలుసుకుంటే విస్తుపోవల్సిందే. ఇందుకు తాజా ఉదాహరణ ఓ ఫిట్టర్ నిర్వాహకం**

**నంద్యాల, మే 15, ప్రభాతవార్త ప్రతినిధి**

హరిజనవాడ ప్రాంతంలో నూతన పైపులైన్లు వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పైపులైనులు ఏర్పాటు చేసే సమయంలో గతంలో ఉన్న మంచినీటి కొళాయిల కనెక్షన్లు కట్ అవుతున్నాయి. నిబంధనల ప్రకారం కట్ అయిన వారి నుంచి ఏమి తీసుకోకుండ కనెక్షన్‌ను పునరుద్దరించవలసి ఉంది. అయితే నిబంధనలను తుంగలో తొక్కికట్ చేసిన కొళాయి కనెక్షన్ కావాలంటే ఆ ప్రాంత ఫిట్టర్‌కు రూ. 5నుంచి 6వేలు ఇస్తేనే కనెక్షన్ ఇస్తున్నారని పలువురు వాపోతున్నారు. గతంలో ఆ ఫిట్టర్ మాజీ ఎంఎల్ఏ శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి సతీమణి నాగి నిరెడ్డి వార్డులో సైతం చేతివాటం చూపాలని చూడటంతో బాధితులు శిల్పా దృష్టికి తీసుకువెళ్లడంతో ఫిట్టర్‌ను గట్టిగా మందలించారు. ప్రస్తుతం కొనసాగుతున్న దోపిడీని అధికారులు, నేతల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం ఉండదని ప్రజలు అంటున్నారు. గతంలో శిల్పా రవి అందుబాటులో లేకపోతే కొందరు ద్వితీయశ్రేణి నాయకులకు చెప్పినా ఫలితం ఉండేదని చెప్పడం గమనార్హం. కూటమి ప్రభుత్వం లోనాయకులు, అధికారులు ప్రజాసమస్యలు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలమేరకు ఇంటి కొళాయి కనెక్షన్‌కు సుమారు రూ. 15వేల దాకా వ్యయమవుతుంది. కమర్షి యల్ కనెక్షన్లు అంటే ఆసుపత్రులు, అపార్టుమెంటులు, కళాశాలలు, హాస్టళ్లు, వ్యాపార సముదాయాలకు డిపాజిట్‌తో పాటు మీటరు బిగించి వాడుకున్న నీటికి రీడింగ్ ద్వారా డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. ఫిట్టర్లు ఇష్టారాజ్యంగా వ్యాపారానికి కనెక్షన్లు ఇవ్వకుండ గృహావసరాల పేరుతో కనెక్షన్లు ఇచ్చి మున్సిపాల్టీ ఆదాయానికి గండికొడుతున్నారు. వ్యాపారసంస్థల వారు వేల రూపాయల నీరు వాడుకుని నెలకు కేవలం రూ. 80చెల్లిస్తూ ప్రతి నెల వారి వద్ద ఫిట్టర్లు అంతో ఇంతో తీసుకునే వారని సమాచారం. ఇటీవల స్పెషల్ డ్రైవ్ పెట్టడం, పన్నుల వసూళ్ల 5వ స్థానం నుంచి 98వ స్థానానికి చేరుకున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో అధికారుల తనిఖీల్లో ఆసక్తికరమైన అంశాలు బయట పడ్డాయి. పేరున్న ఆసుపత్రులు, అపార్టుమెంటులు, హాస్టళ్లకు ఇచ్చిన 228 కనెక్షన్లను అధికారులు గుర్తించారు. గుర్తెరగనివి ఎన్ని ఉన్నాయో ఫిట్టర్లకే తెలియాలి. అధికారులు దోపిడీ వివరాలను బహిర్గతం చేయాలని మీడియా వారు అడిగినా సమాచారం ఇవ్వడం లేదు. దీనిని బట్టి చూస్తే నంద్యాలలో నేతలు ఉన్నారా, లేరా అన్న సందేహం వస్తుంది. అధికారుల మాత్రం అందినంతకు దోచుకో అన్న చందంగా మారారు. ప్రస్తుత పరిణామాలను బట్టి ప్రస్తుత కూటమిప్రభుత్వం కంటె గతంలో అధికారంలో ఉన్న వైకాపా ప్రభుత్వమే మేలని ప్రజలు బహిరంగంగా చెబుతున్నారు.


## అంగరంగా వైభవముగా పాండురంగ స్వామి.. రథోత్సవ వేడుకలు..!

**: పూజలు చేసి ప్రారంబించిన రోడ్డు భవనాల శాఖ మంత్రి**



**కోవెలకుంట్ల, మే 15, ప్రభాతవార్త**

కోవెలకుంట్ల పట్టణంలోని శ్రీపాండురంగ స్వామి రథోత్సవ వేడుకలు అత్యంత వైభవపేతముగా సాగింది. ఈ రథోత్సవ వేడుకులకు రాష్ట్ర రోడ్డు భవనాలు, మౌళిక వసతుల శాఖా మంత్రి బిసి జనార్దనరెడ్డి హాజరై స్వామికి పూజలు చేశారు. అనంతరము రథమును లాగి లాంచనముగా ప్రారంబించారు. ఈ నెల 7 తేది నుండి పట్టణ ప్రజలు అరార్థ్యదైవమైన శ్రీపాండు రంగు స్వామి బ్రహ్మోత్సవాలు అంగాంగ వైభవముగా నిర్వహిస్తున్నారు. అందులో బాగంగ స్వామి వివిద రూపాల్లో భక్తులకు దర్శనము ఇచ్చారు. అందులో బాగంగా గురువారము ఉదయం పూర్ణాంహుతి నిర్వహించారు అనంతము రిటైర్డ్ విద్యాశాఖాదికారి ఏరాసు గోపాల రెడ్డి అర్థిక సహాయంతో అన్నదానము కార్యక్రమము చేపట్టారు. అనంతము సాయంత్రము 4.30నిమిషాలకు మంత్రి అలయం వద్దకు చేరుకున్నారు. అనంతరము మంత్రి పూజలు చేశారు. అటు తర్వాత వేలాదిమంది తరలి రాగా అందరి సమక్షంలో మంత్రి స్వామి రథమునుకు ఉన్న గొలునును పట్టి మొదటిగా లాగారు. దీనితో రథము పట్టణ పురవీదులు గుండా గోవింద నామస్మరణతో సాగింది. ముందుగా కేవలము 15నిమిషాల వరకు అని చెప్పిన మంత్రి ఏకంగా 2గంటల పాటు ఉండి రథోత్సవములో ఉత్సాహముగా భక్తులు, కార్యకర్తలతో రథము ముందుగా మంత్రి బిసి కాలినడకన సంత పేట వరకు కొనసాగారు. అసమయంలో మంత్రి 10నిమిషాలకు ఒక పర్యాయం వెనుకకు తిరిగి చూస్తు స్వామిని దర్శించుకుంటునే కార్యకర్తలతో పోటోదిగుతూ వారిని అనందపరచారు. అయితే పాండురంగ స్వామి రథోత్సవము వీదులు వెంట వెల్లుతుండగా మహిళ పూజలు అందుకున్నారు. అడు గడుగున పూజలు అందుకుంటు ముందుకు సాగారు. స్వామి రథోత్సవములో వివిద రూపల్లో వేషదారణ భక్తులను అకట్టుకుంది. ముఖ్యంగా సీతారాములు, సూర్పునక్క, కోలాటము, బారీ అకారములో మనుషులు, భక్తులను అకుట్టుకుంది అనంతరము స్వామి రథమును స్థానిక గాందీసెంటరు వద్ద నిలిపి వేశారు ఈ రథోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీసంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ హనుమంతునాయక్ నేతృత్వంలో బారీ బందోబస్తు నిర్వహించారు. ఈకార్యక్రమలో మండల మాజీ అద్యక్షులు బివిప్రసాదరెడ్డి గువ్వల సుబ్బారెడ్డి, పెనుగొండ రాజశేఖరు, కరిమద్దెల మురళీ, కరిమద్దెల లక్ష్మినాగేంద్ర కుమారు, వాసగిరి నాగేంద్ర, రాజు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.






## సిక్యాంపు రైతు బజారును సందర్శించనున్న.. ముఖ్యమంత్రి

- హడావిడిగా సి క్యాంపు రైతు బజారు ముస్తాబు
- మిగతా రైతుబజార్‌లను విస్మరించిన అధికారులు
- రైతుబజార్‌లలో సమస్యల తాండవం






**కర్నూలు అర్బన్ మే 15, ప్రభాతవార్త:**

రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కర్నూలుకు రానున్నారు. స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర పి-4 మార్గదర్శి మరియు బంగారు కుటుంబం కార్యక్రమం లో భాగంగా మొదటగా సి క్యాంపు రైతు బజారును సందర్శంచను న్నారు. సి క్యాంపు రైతు బజారులోని చెత్తను, గుంతలను పెయింటింగ్, పా ్యచ్‌లతో మరియు బాత్‌రూం లను హడావిడిగా మైనర్ రిపేర్లు చేసి ముస్తాబు చేసేందుకు చర్యలు చేపట్టిన మార్కెటింగ్ శాఖ మున్సిపల్ అధికారులు, ప్రధానంగా గత కొన్ని నెలలుగా రైతు బజారుచుట్టు పరిసర ప్రాంతాలు చెత్తతో పేరుకుపోయి రైతు బజారుకు వచ్చే వ్యాపారులు, వినియోగదారులు ముక్కుపుటలు అదిరిపోయేలా కంపు వాసన వచ్చేది. కూరగాయల కొనుగో లుకు చాల ఇబ్బందుల ఎదు ర్కొంటూ ఆరోగ్యాలు సైతం దెబ్బతినేలా ఉండేది. రోడ్లకు ఇరువైపులా తోపుడుబండ్ల వ్యాపారస్థులు వ్యాపారం చేయడం వల్ల అటు ఇటు ట్రాఫిక్ సమస్యలు ఉండేవి. ముఖ్యమంత్రి రాక తో రోడ్డుకు ఇరువైపులా వా ్యపారులు బండ్లను తీయి ంచి చిన్న వ్యాపారులను పంపడం వల్ల రోడ్లు శుభ్రం చేశారు. ఇన్నిరోజులుగా పరిశు భ్రతను మరిచిన అధి కారులు ముఖ్యమంత్రి రాకతో సి క్యాంపు రైతుబజారును సిద్ధం చేస్తున్నారు. అయితే ఇదేవి ధంగా అమిన్ అబ్బాస్ నగర్, కొత్తపేట రైతుబాజర్‌లను పూర్తిగా విస్మరించిన అధికారులు అయా రైతు బజారులలో సమస్యలు తాండవం చేస్తు న్నాయి. సిక్యాంపు రైతు బజారును సిద్ధం చేస్తున్నం దుకు అక్కడి రైతు బజార్‌లను మరిచారా అని వినియోగదా రులు వేలెత్తిచూపు తున్నారు. మార్కెటింగ్ శాఖ వద్ద బడ్జెట్ లేదా ఆదాయ వనరులు ఉన్నకూడ వాటిని ఎందుకు పట్టించుకోవడం లేదు అని విని యోగదారులు గుర్తుచేస్తున్నారు. ఇన్నిరోజులుగా గాలికి వదిలే శారని వెంకటరమణ కాలనీ రైతు బజారులో వర్షం వచ్చినప్పుడు కాల్వలుల లేక నీరుపోవడానికి వీలులేక రైతు బజారు మధ్యలో ఒక గుంతతీసీ నీళ్లు నిల్వ చేసేలా అధికారులు చర్యలు చేపట్టారు. ఈరకంగా దోమలు నీటికుంటల్లో తాండవం చేసి రోగాలకు దారీతీసే అవకాశం ఉందని విషయాన్ని అక్కడి రైతు బజారులోని వినియోగదారులు గుర్తుచేశారు. దోమలు ఎక్కువగా ఉండడంతో ఇక్కడికి వస్తే రోగాలు చుట్టుముట్లే అవకాశం ఉందని వాపోతు న్నారు. ఈవిషయాన్ని విస్మరించిన అధికారులు తరువాత అయిన వీటిపై చర్యలు తీసుకుంటారని వినియోగదారులు కోరుకుంటున్నారు.



## గుంతలు పడ్డ.. ఐరన్‌బండ, ఎన్నెకండ్ల రహదారి

**గోనెగండ్ల, మే, 15, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని ఐరన్‌బండ, ఎన్నెకండ్లకు వెళ్లే రహదారి గుంతలు పడి రాళ్లు తెలి ఆధ్వానంగా మారిపోయింది. దీంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి పూట ద్విచక్రవాహన దారులు, ఆటోలు గుంతలలో పడి గాయాలపాలైన సంఘటనలు ఉన్నాయి. ఇదే రహదారి వెంట గోనెగండ్ల నుంచి ఐరన్‌బండ, ఎన్నెకండ్ల గ్రామాలకు బస్సులు, ఆటోలు వెలుతుంటాయి కావున గుంతలు పడిన రోడ్డును బాగు చేయాలని ఆయా గ్రామాల వారు వాపోతున్నారు. రహదారిని బాగుచేయాలని పలు మార్లు అధికారులు, నాయకుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికి ఫలితం లేకుండా పోయిందన్నారు. రహదారి మొత్తం గుంతపడి పోవడంతో ద్విచక్ర వాహనాలను, ఆటోల రాక పోకలకు ఇబ్బందిగా మారిందని దీనికి తోడు ఈ గ్రామాల విద్యార్థులు చదువుకునేందుకు గోనెగండ్లకు రావాల్సి ఉండటంతో సైకిళ్లు, ద్విచక్రవాహనలు ఆటోలలో వచ్చేందుకు ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికై సంబందిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# ఈనెల 18, 19తేదీల్లో వాసాపురం వెంకటేశ్వరస్వామి తృతీయ వార్షికోత్సవం





అమ ్మవార్ల ్లకు, వాసాపురం వెంకటేశ్వరస్వామి

**- అంగరంగవైభవంగా ఏర్పాట్లు**





**రుద్రవరం, మే 15, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన రుద్రవరం అప్పనపల్లె ప్రధాన రహదారిలో వెలసిన శ్రీవాసాపుర వెంకటేశ్వర స్వామి మానస సరోవర లింగేశ్వర తృతీయ వార్షికోత్సవ మహోత్సవ ఆహ్వాన కార్యక్రమం ఈనెల 18నుంచి 19వరకు కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆలయ నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఈనెల 18న ఉదయం 6గంటల నుంచి విశ్వక్సేనపూజ, గజపూజ స్వస్తివచనం, మాతృకాపూజ, రక్షాబంధనం, ఋత్వికరణం, కలశసా ్థపన, మండపఆరాధన, సాయంత్రం 7గంటలకు మహాలింగార్చన, ఏకదశ వాహరుద్రాభిషేకం, 19న ఉదయం 8గంటలకు అగ్నిప్రతిష్ఠ, గణపతిరుద్ర, నవగ్రహ, ప్రధాన దేవత మూలమంత్రహోమములు, సుదర్శన హోమంలు, పూర్ణాహుతి, మంగళహారతి నిర్వహిస్తామన్నారు. ఉదయం 10గంటల నుంచి మహా త్రిపురసుందరీ, మానసలింగేశ్వరస్వాముల కళ్యాణోత ్సవం, అనంతరం స్వామిపల్లకిసేవ, సాయంత్రం 5గంటలకు యాళ్లూరు గ్రామం వారిచే శ్రీభజరంగికోలాటం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలనిన్ని ఆలయ ప్రదాన అర్చకులు వారణాసిగోపిశర్మ, శివ ఆధ్వర్యలో నిర్వహిస్తు న్నామన్నారు. 19న ఉదయం లక్ష్మీగోదాదేవి.. ప్రత్యేకాభిషేకార్చనలు, పూజాకార్యక్రమాలు, అలంకరణ నిర్వహిస్తామన్నారు. లక్ష్మీగోదాదేవి సమేత వెంకటేశ్వరస్వామి కళ్యాణం నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం మూడుగంటలకు బాలభవన్ నంద్యాల విద్యార్థులతో భరతనాట్య ప్రదర్శన ఉంటుందన్నారు. ప్రతిరోజు వార్షికోత్సవానికి వచ్చే భక్తులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం అన్నప్రసాదవితరణ, రాత్రికి అల్పాహారం ఏర్పాటుచేస్తునా ్నమన్నారు. ఈ కళ్యాణంలో దంపతులు కూర్చోవాలంటే సంప్రదాయ దస్తులు ధరించి రావాలన్నారు. టిటిడి ప్రముఖ వ్యాఖ్యాత హయాగ్రీవాచార్యులతో ప్రవచన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనేశ్వరి పీఠాధిపతి కమలానందభారతీస్వాములతో కుంభాభిషేక కార్యక్రమం విశేషంగా నిర్వహిసా ్తమన్నారు. ఈ కార్యక్రమములు తిరుమల తిరుపతి దేవస్థానం పండితులు మాల్యవంతం శ్రీనివాసదీక్షితులు ఆధ్వర్యంలో నిర్వహించబడతాయని నిర్వాహకులు తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమంలో విరివిగా పాల్గొని వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఆలయకమిటీ అధ్యక్షులు శింగతల మధుసూదనరెడ్డి, ఉపాధ్యక్షులు రంగనాయకులు శెట్టి, కోశాధికారి కానాలఈడిగె నరసింహులు, కమిటీ సభ్యులు, భక్తులు కోరుతున్నారు.



# 19న శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ 93వ వెండి రథోత్సవం

**- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ నిర్వాహకులు**





**ఆదోనిలీగల్, మే15, ప్రభాతవార్త;** ఆదోని ప్రజల ఇలవేల్పు శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ 93వ వెండి రథోత్సవం ఈనెల 19వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాచోటి రామయ్య గురువారం తెలిపారు. ఈనెల 19న ఉదయం 5 గంటలకు అవ్వవారి మూలవిరాట్‌కు క్షీరాభిషేకం చేసి పట్టు వస్త్రాలు పూలతో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తామన్నారు. అవ్వవారి మూర్తిని వెండి రథంపై ఉంచి ఆదోని పురవీధులగుండా ఉత్సవం ఊరేగింపు మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. వచ్చిన భక్తులకు మంచినీరు, అన్నదాన సౌకర్యాలను కల్పించినట్లు చెప్పారు.

# రీ సర్వేను వేగవంతం చేయాలి

**- ఆర్డీఓ నాగజ్యోతి**



**పాములపాడు (రూరల్), మే 15,ప్రభాతవార్త:** పాములపాడు మండలం మిట్టకందాలలో జరుగుతున రీ సర్వేను ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి రీసర్వేను వేగవంతం చేయాలని రెవిన్యూ అధికారులను అదేశించారు. గురువారం మిట్టకందాలలో జరుగుతున్న రీసర్వేను పరిశీలించారు. అదే గ్రామంలో అగ్రిగోల్డ్ భూములను కూడ సిఐడి అధికారులతో కలిసి సర్వే చేశారు. మిట్టకందాల గ్రామంలో అగ్రిగోల్డ్‌కు సంబంధించి 92.98 సెంట్లు భూమి ఉన్నట్లు ఆర్డీఓ తెలిపారు. భూములను సర్వే నిర్వహించి ప్రభుత్వం సా ్వధీనం చేసుకొని భూములను వేలం వేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ పటాన్ బాబు, రీసర్వే డిటి సుప్రియ, ఆర్ఐ ఖాజాబీ, విఆర్వో ముర్తుజా వలి, సర్వేలు పాల్గొన్నారు.

# దత్తాత్రేయస్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,మే15,ప్రభాతవార్త**



లోక కల్యాణం కోసం దేవస్థానం గురువారంనాడు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీదత్తాత్రేయస్వామివారికి విశేష పజలను నిర్వహించింది.ప్రతి గురువారం దేవస్థానసేవగా(సర్కారీ సేవగా)ఈ కైంకర్యం జరిపించబడుతోంది.ఈ పూజకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది.ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృథ్యాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి.లోకద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తా త్రేయునిగా అవతరించారు.అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు.ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి.అందుకే ఈ వృక్షాన్ని దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు.వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.

# దివ్యాంగులకు ఉచిత హెల్త్ కార్డులు పంపిణీ



**నంద్యాల టెక్కె, 15 మే, ప్రభాతవార్త:**

రాష్ట్ర మంత్రి, నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండీ.ఫరూక్ జన్మదినాన్ని పురస్కరించుకుని దివ్యాంగులకు మందులు, ఉచిత హెల్త్ కార్డులు పంపిణీ చేశామని మాజీ ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ తెలిపారు. నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర ్యంలో నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీవీ.రమణయ్య అధ్యక్షతన నంద్యాల ఐఎంఏ సౌజన్యంతో గురువారం దివ్యాంగులకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 20మంది దివ్యాంగులకు రూ.15వేలు విలువ చేసే నెలవారీ మందులు, 10మందికి ఉచిత ఓపీ హెల్త్ కార్డులను డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ మధుసూదన్‌రావులు అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ నంద్యాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు మంత్రి ఫరూక్ చేపట్టారని, నంద్యాల అభివృద్ధిలో మంత్రి ఫరూక్ కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. మంత్రి ఫరూక్ భవిష్యత్తులో మంచి ఆరోగ్యంతో సుదీర్ఘకాలం ప్రజాసేవలో కొనసాగాలన్నారు. ఈకార్యక్రమంలో సంఘం కార్యదర్శి రామలింగం, జిల్లా సంఘం కార్యవర్గ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నిధులు విడుదల అవుతున్నాయి గృహనిర్మాణాలను పూర్తి చేసుకోండి



**గోనెగండ్ల,మే,15,ప్రభాతవార్త**

గత ప్రభుత్వంలో నిధులు అందక నిలిచిపోయిన గృహాలకు ఈ ప్రభుత్వం నిధులను విడుదల చేస్తుంది కావున త్వరగా పెండింగ్‌లో ఉన్న గృహాలను పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో మణిమంజరి,హౌసింగ్ ఏఈ షేక్షావలి కోరారు.గురువారం మండల పరిధిలోని అయ్యకొండ గ్రామంలో ఎంపీడీవో,హౌంసిగ్ ఏఈ పర్యటించారు.గృహానిర్మాణాలను మధ్యలో నిలిపివేసిన లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం గతంలో హౌసింగ్ స్కీం కింద మంజూరై సగంలో నిలిచి పోయిన ఇండ్ల నిర్మాణం కోసం అదనపు నిధులను విడుదల చేస్తుంది.ఇండ్ల నిర్మాణ పనులకు వెంటనే పూర్తి చేసుకోవాలని కోరారు..ఈ సందర్భంగా ఎంపీడీవో మణిమంజరి,హౌసింగ్ ఏఈ షేక్షవలి మాట్లాడుతూ గతంలో గోనెగండ్ల మండలంకు 1176 గృహాలు మంజూరు అయ్యాయని అందులో 443 గృహాలు నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి.మిగతావి పలు రకాల స్టేజిల దగ్గర నిలిచిపోయాయని తెలిపారు.ఇళ్లు మంజూరైన లబ్ధిదారునికి ప్రభుత్వ నిర్మాణం కోసం రూ.1.80లక్షలు మంజూరు అయ్యేయని అయితే ఆ పాత బిల్లుతో పాటు అదనంగా బీసీ,ఎస్సీ లకు మరో రూ.50వేలు,ఎస్టీలకు రూ.75 వేలు విడుదల చేస్తున్నట్లు హౌసింగ్ ఏఈ తెలిపారు.ఇప్పటికే మండలంలో 139 మంది లబ్ధిదారులకు అదనపు బిల్లు మంజూరైనట్లు ఆయన పెర్కోన్నారు.కావున లబ్ధిదారులు ఈ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# విద్యుత్ ఘాతంతో గేదె మృతి




**పాములపాడు (రూరల్), మే 15, ప్రభాతవార్త:**

మండలం, రుద్రవరం గ్రామానికి చెందిన జె శ్రీనివాసులు పాడిగేదె విద్యుత్ ఘాతానికి గురై మృతిచెందింది. స్థానికుల వివరాల మేరకు విద్యుత్ తీగలు గత కొంతకాలంగా కిందపడినప్పటికి విద్యుత్ అధికారులు పట్టించుకోలేదని వారి నిర్లక్ష్యం వల్లే పాడిగేదె మృతి చెందిన గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీనివాసులుకు దాదాపు రూ.70 వేలునష్టం వచ్చిందన్నారు. నెల క్రితంలో కూడ ప్రమాదాలు జరిగాయని విద్యుత్ అధికారులపై గ్రామ ప్రజలు అగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికైన విద్యుత్ అధికారులు తీగలు కిందవేలాడకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య ఘనంగా మంత్రి ఫరూక్ జన్మదిన వేడుకలు

**నంద్యాల, మే 15, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల మార్కెట్‌యార్డు చైర్మన్ గుంటుపల్లి హారిబాబు ఆధ్వర్యంలో గురువారం రాష్ట్రన్యాయ, మైనార్టీసంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ 75వ జన ్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రైతునగరం సమీపంలోని సాయిఈశ్వరనగర్‌లోని వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి మంత్రి పుట్టినరోజుల వేడుకలను జరుపుకొన్నారు. మంత్రి పుట్టినరోజును పురస్కరించుకుని వృద్ధులకు అల్పాహార విందును గుంటుపల్లిహరిబాబు ఏర్పాటు చేశారు. ఆశ్రమంలోని వృద్ధులు మంత్రికి శుభా కాంక్షలు తెలియజేయగా మంత్రి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మండ్లగుర్రప్ప, టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఫ్లోరోసిస్ బాధితులకు మందులు పంపిణీ చేసిన వైద్యాధికారి

**- మందులను క్రమం తప్పకుండా వాడాలి**

**- వైద్యాధికారి కిరణ్‌కుమార్**

**గడివేముల, మే15, ప్రభాతవార్త;** మండలంలోని కరిమద్దెల గ్రామంలో ఎన్నో యేళ్ల నుంచి ఫ్లోరోసిస్ బారిన పడిన బాధితులకు నేషనల్ ప్రోగ్రాం అండ్ కంట్రోలర్ ఫ్లోరోసిస్ ప్రోగ్రాంలో భాగంగా గురువారం గడివేములలోని పీహెచ్‌సీ వైద్యాధికారి కిరణ్‌కుమార్ మందులను పంపిణీ చేశారు. మల్టీ విటమిన్ సీ మందులను ఆరు సంవత్సరాల్లోపు పిల్లలకు వారానికి రెండుసార్లు సగం మాత్ర చొప్పున రెండు నెలలు వేసుకోవాలన్నారు. అలాగే పెద్దవారికి కాల్షియం మరియు మల్టీ విటమిన్ మాత్రలు రెండుసార్లు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ సర్వేశ్వరమ్మ, ఏఎన్ఎం ఆనంభారతి, ఆశాలు శివనాగలక్ష్మి, విజయకుమారి, అన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.



# పట్టణంలో శాంతిభద్రతలే లక్ష్యం...: అర్బన్ సీఐ రాము

**: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించండి**

**: చట్టాలను ఉల్లంఘన చేస్తే కఠినమైన చర్యలు తప్పవు**

**ఆత్మకూరు మే15, ప్రభాతవార్త;**

పట్టణంలో శాంతి భద్రత లక్ష్యంగా అంటూ ఆత్మకూరు అర్బన్ సీఐ రాము అన్నారు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణం లో అనుమానంగా ఉన్న ప్రయాణికుల బ్యాగులను తనిఖీలు చేశారు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులు దొంగల పట్ల ప్రమతంగా ఉండి విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని ప్రయాణికులకు సూచించారు అనంతరం లాడ్జింగ్ లలో తనిఖీలు నిర్వహించి ద్విచక్ర వాహనదారులకు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనానికి సంబంధించిన లైసెన్సులు ఇన్సూరెన్స్ రికార్డులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిఐ రాము మాట్లాడుతూ.... నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆత్మకూరు డి.ఎస్.పి రామంజి నాయక్ ఆదేశాలతో పట్టణంలో స్పెషల్ డ్రైవ్ కింద తనిఖీలు చేయడం జరిగిందని తెలిపారు అసాంఘిక శక్తులకు కొమ్ము కాస్తే సహించేది లేదని చెప్పారు పట్టణ ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఉండాలని తెలియజేశారు చిన్న విషయాలకు తగాదాలు పడుతూ తరచుగా వివాదాస్పదంగా ఘర్షణలు చేసుకుంటూ ఉంటే కేసులు తప్పవని హెచ్చరించారు ముఖ్యంగా వాహనదారులు చట్టాలకు విరుద్ధంగా రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపితే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని తెలిపారు ఎవరైనా పట్టణంలో అనుమాన స్పదంగా తిరుగుతే వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చే విధంగా ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు నేర చరిత్ర



నియంత్రించే విధంగా శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని సాంఘిక శక్తులకు కొమ్ముకాసే వారిపై పోలీస్ శాఖ ప్రత్యేక నిగా ఉంచిందని సూచించారు ప్రజలకు ఉన్న సమస్యలపై పోలీసులను ఆశ్రయిస్తే ఆ సమస్యల్ని సామరస్యంగా పరిష్కారం చేస్తామని సిఐ రాము పట్టణ ప్రజలకు భరోసా కల్పించారు మీరు వెంట ఎస్ఐ పోలీస్ సిబ్బంది ప్రత్యేక పోలీస్ బృందం పాల్గొన్నారు

# వారసత్వ రాజకీయాలకు దూరం

**ఆదోని మే 15 ప్రభాతవార్త :** మేము రాజకీయంలో ఉన్నంతవరకు బిజెపి తో ఉంటాంఅని, వెల్లాల లలితామధుసూధనశర్మగురువారం కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలను చూసి చాలా కలతచెందామని కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ఆమె భర్త మధుసూధనశర్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోజు మీడియాతో మాట్లాడుతూ మంగళవారము సాయంత్రం మున్సిపల్ కౌన్సిల్ హాలులో అత్యవసరం సమావేశం ఏర్పాటు చేరారని ఈ సమావేశానికి వెళ్ళినప్పుడు మా ఎమ్మెల్యే పార్థసారథి మరియు కూటమిలోని ప్రధాన నాయకుల సూచనల మేరకు తాత్కాలిక చైర్మన్ గా ఎన్నికైన ముల్లా మహమ్మద్ గౌస్ ని చైర్మన్ హోదాలో మొదటి సారి కలవడం వల్ల ఎలాగో మరో వారం రోజుల్లో చైర్మన్ పదవి కోల్పోతారు కాబట్టి మళ్ళీ కలవడానికి పదవి ఉండదనే ఉద్దేశంతో గౌస్ ని గౌరవంగా చైర్మన్ చాంబర్లో కలిసి సన్మానించడం జరిగింది తప్ప అందుకు



ప్రత్యేకత ఏమీ లేదని లలితామధుసూధనశర్మ లు వివరించారు. భారతీయజనతాపార్టీ జాతీయ పార్టీ అని దాదాపు 22రాష్ట్రాలలో అధికారములో ఉన్న పార్టీ అని అలాంటి పార్టీలో కొనసాగడమే మా అదృష్టంగా భావిస్తున్నామని అలాంటప్పుడు ఆంధ్రప్రదేశ్ లో కూటమి దెబ్బకు కేవలం పదకొండు సీట్లకు పరిమితమై ప్రతిపక్ష హోదా కూడా లేని పార్టీలో చేరడానికి చోటామోటా నాయకుల ద్వారా పైరవీలు చేయవలసిన అవసరం మాకు లేదని ఘాటుగా సమాధానం చెప్పారు. అంతేకాకుండా మా కుటుంబం కేవలం మేము ఉన్నంతవరకు మాత్రమే రాజకీయాలు చేస్తామని తరువాత మా పిల్లలను రాజకీయాల్లోకి తీసుకొచ్చి వారసత్వ రాజకీయాలు మా కుటుంబం చెయ్యదని కూడా ఈ సందర్భంగా లలితామధుసూధనశర్మ లు వివరణ ఇచ్చారు. ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి అన్న మాకు చాలా ప్రాధాన్యతను ఇస్తున్నారని అవసరమైనప్పుడు హైదరాబాద్ లో ఉన్న అర్ధరాత్రి ఫోన్ చేసిన స్పందించి సమస్యల పరిష్కారానికి మాకు సహకరిస్తున్నారని కాబట్టి అటువంటి నాయకుడు ఎమ్మెల్యే పార్థసారథి ని వదిలి వెళ్లే సమస్యే ఉత్పన్నం కాదని లలితమధుసూనశర్మ తెలిపారు. ఇకపోతే మా అమరావతి నగర్ వార్డుకు సంభందించిన ఓట్లు దాదాపు 390ఓట్లు సందీప్ రెడ్డి వార్డు పరిధిలోని బీరప్ప నగర్ మరియు మాదిరి గేరిలో ఉన్నాయని కౌన్సిలర్ ఎన్నికల సమయంలో మేము ఒక్కరోజు కూడా ఆ వార్డులోని ప్రజల దగ్గరకు ప్రచారానికి వెళ్ళకపోయిన సందీప్ రెడ్డి ఆ ఓటర్లందరి దగ్గరకు వెళ్ళి నా భార్య లలితమ్మ ఓట్లు వేయాలని ప్రచారం చేసాడని అటువంటి వ్యక్తి ఆయన పార్టీలో రాష్ట్రస్థాయి పదవి వచ్చినప్పుడు అభినందనలు తెలిపి శాలువాతో సన్మానించడం జరిగింది తప్ప ప్రత్యేకంగా లేదా రహస్యంగా చేసినటువంటి సన్మానం కాదని, మా వార్డు సమస్యలపైన గాని మా పార్టీ తరుపున గాని మా పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉంటామని కౌన్సిలర్ లలితమ్మ తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం మా వార్డు ప్రజా సమస్యలను, బిజెపి పార్టీ మాకు ఇచ్చిన గౌరవాన్ని ముఖ్యంగా మా ఎమ్మెల్యే పార్థసారథి మాకు ఇచ్చే ప్రాధాన్యతను మా గొంతులో ప్రాణం ఉండగా వైసిపి పార్టీకి తాకట్టు పెట్టమని లలితమ్మ దంపతులు ఆవేదనతో తెలిపారు. దయచేసి పత్రిక సోదరులు కూడా ఏదైనా వార్తలు రాసేటప్పుడు అందుకు సంబంధించిన వ్యక్తులతో వివరణ తీసుకుని రాస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు.

# సబ్సీడీ కింద గ్రాసం గడ్డి విత్తనాలు పంపిణీ




**గోనెగండ్ల, మే, 15, ప్రభాతవార్త**

రైతులు గ్రాసం కొరతతో ఇబ్బందులు పడకుండ ఉండేందుకు గాను ప్రభుత్వం 50 శాతం సబ్సీడీ కింద రైతులకు గ్రాసంను అందజేస్తున్నట్లు పశువైద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం మండల కేంద్రమైన గోనెగండ్లకు 72 గ్రాసం బ్యాగ్‌లు వచ్చాయన్నారు. ఒక్కొక్క బ్యాగ్‌లో 50కేజిల గ్రాసం ఉంటుందన్నారు. ఒక బ్యాగ్ ధర రూ.1150 కాగా రైతులకు 50 శాతం సబ్సీడీ కింద గ్రాసం అందజేస్తుందని తెలిపారు. గోనెగండ్లకు 40 బ్యాగ్‌లు ,ఐరన్‌బండ, గంజహళ్ళి, అగ్రహారం, బైలుప్పల, గ్రామాలకు గ్రామానికి 8బ్యాగ్‌ల చోప్పున అందజేస్తున్నమని మిగిలిన గ్రామాలకు త్వరలో గ్రాసం బ్యాగ్‌లను అందజేస్తామన్నారు. అలాగే తమ పొలాలలో పశువుల గడ్డిని సాగుచేసుకునే రైతుల కోసం ప్రభుత్వం ఉచితంగా గడ్డి విత్తనాలను పంపిణీ చేస్తుందని మండలంలోని 23 రైతు సేవా కేంద్రాలలో గడ్డి విత్తనాలు ఉన్నాయని ఆసక్తి గల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొంత మంది రైతుకు గడ్డి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హైమావతి, టీడీపీ నాయకులు బేతాళ బడేసా, అడ్వకేట్ చంద్రశేఖర్, నూరఅహ్మద్, శ్రీధర్‌నాయుడు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వాటర్‌ప్లాంట్లను తనిఖీ చేసిన ఎంపిడిఓ



**రుద్రవరం, మే 15, ప్రభాతవార్త**

మండలంలోని కె.కొత్తూరు, యల్లావత్తుల, చిన్నకంబలూరు ఆర్ఓ వాటర్‌ప్లాంట్లను గురువారం రుద్రవరం ఎంపిడిఓ భాగ్యలక్ష్మి తనిఖీ చేశారు. కొత్తూరు, యల్లావత్తుల, చిన్నకంబలూరు, కోటకొండ గ్రామాల్లో ఇన్ క్లోరినేషన్‌ను ఆమె తనిఖీ చేశారు. సిబ్బందితో సమావేశమై మన మిత్ర క్యాంపెయిన్ సర్వే, వర్క్‌ఫ్రం హోం, హోస్‌హోల్డ్ జియోట్యాగింగ్, ఆధార్‌లేని పిల్లల వివరాలు, ఎపిసిఐ అకౌంట్స్ యాక్షన్ టేకెన్ రిపోర్ట్, వాహనమిత్ర ఆధార్ సీడింగ్, పిజిఆర్‌ఎస్ పీడ్‌బ్యాక్, డెయిలీ అటెండెన్స్, సర్వేలు ఏవిధంగా చేస్తున్నారు తెలుసుకుని సూచనలు అందించారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శులు పాములేటి, కొండయ్య, నరసింహవర్మ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నజీర్, వెల్ఫేర్ అసిస్టెంట్లు నాయక్, ఆర్‌బికె సిబ్బంది చాణక్య, సచివాలయసిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ఎయిడ్స్‌పై కళాజాత బృందాల ద్వారా అవగాహన




**నంద్యాల టెక్కె, 15 మే, ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు ఎయిడ్స్‌పై కళాజాత బృందాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఆర్.వెంకటరమణ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఆర్.వెంకటరమణ జెండా ఊపి ప్రారంభించి కార్యక్రమాల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కళాజాత బృందానికి పలు సూచనలు చేశారు. హెచ్ఐవీ సంక్రమించే మార్గాలు, అందుబాటులో ఉన్న సేవలు, చికిత్స కేంద్రాలు తదితర వాటితో పాటు హెచ్ఐవీ చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ఎన్‌జీఓలు, వైద్య ఆరోగ్య సిబ్బంది ఐసీడీఎస్, స్వయం సహాయక సంఘాలతో సమన్వయం చేసుకుంటూ కళాజాత బృందాల ద్వారా పెద్దఎత్తున ప్రజలు పాల్గొని అవగాహన పొందేలా చూడాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం వైద్యాధికారి డా.అంకిరెడ్డి, వైదు ్యలు కాంతారావు, డా.నౌషీన్‌తోపాటు ఎయిడ్స్ నియంత్రణ విభాగం క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకటరత్నం, వీఎంఎం సంస్థ మేనేజరు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.


# రాజకీయలు చేస్తున్న బిజెపి నాయకులకు ప్రజలు గుణపాఠం చెప్పాలి

**: ఆలూరు నియోజకవర్గం జై భారత్ పార్టీ మాజీ అభ్యర్థి ప్రొఫెసర్ షేక్ షా వలి**



**హోళగుంద మే15,ప్రభాతవార్త :** పాకిస్తాన్ పేరు చెప్పుకొని భారతదేశంలో అనేక రకాలుగా రాజకీయలు చేస్తున్న పార్టీలకు ప్రజలు గుణపాఠం చెప్పే సమయం వచ్చిందని ఆలూరు నియోజకవర్గం జై భారత్ పార్టీ మాజీ అభ్యర్థి ప్రొఫెసర్ షేక్ షా వలి అన్నారు ! ఈ సందర్భంగా గురువారం ఆయన ప్రభాత వార్తతో మాట్లాడుతూ పాకిస్థాన్ దేశం మన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంతా పరిమాణంలో కూడా ఉండదన్నారు అలాగే వాళ్ళ ఆర్మీ సైతం మన సైనిక బలంలో 10వ వంతు కూడా ఉండదని ఇక పాకిస్థాన్ లోని అతి పెద్ద రాష్ట్రం అయిన ..బలుచిస్తాన్ 40 ఏళ్ళ క్రితమే సొంత దేశంగా ప్రకటించుకుదన్నారు కాబట్టి ఇప్పుడు పాకిస్థాన్ తెలంగాణ రాష్ట్రమంతా పరిమాణంలో మాత్రమే ఉంటుంది అంతే !దానిని ప్రపంచ పటంలో లేకుండా చేయాలంటే మన భారత సైన్యానికి పట్టుమని 10.రోజులు కూడా పట్టదు అన్నారు కాని మోడీ పాకిస్థాన్ పై పూర్తి యుద్ధం చెయ్యరని ఎందుకంటే పాకిస్థాన్ పేరు చెప్పి భారత దేశంలో అనేక రాజకీయాలు చేయొచ్చు మరియు ముస్లింలను దోషులుగా చూపిస్తూ అవలీలగా హిందూ సామాజిక వర్గాలకు చెందిన వారి ఓట్లను సంపాదించవచ్చును. పైగా యుద్ధం నెపంతో లక్షల కోట్ల రూపాయల దొంగ లెక్కలు చూపించటమే కాక ప్రజలు మరియు ప్రపంచ దేశాల దృష్టిని తనవైపుకు తిప్పుకోవచ్చును అనే దురుద్దేశంతో మోడీ ఈ టైం పాస్ యుధ్ధాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు అనిమోడీ చేసే ఈ కుటిల రాజకీయాలను దేశంలోని ప్రజలు అందరూ గమనిస్తూ ఉన్నారన్నారు. మరియు తన ఇమేజ్ ను ప్రపంచ దేశాల్లో పెంచుకోవచ్చని ఒక దురాశతో అనవసర యుధ్ధాలు చేస్తూ దేశ ప్రజలపై తన శాడిజంను చూపించి తన రక్త దాహాన్ని తీర్చుకుంటూ ఓ పైశాచిక ఆనందం పొందే మోడీ యొక్క మతోన్మాద రాజకీయలు ఇకపై సాగవు అన్నారుఇన్ని ఉపయోగాలు ఉన్నాయి కాబట్టే మోడీ పాకిస్థాన్ మరియు ఉగ్రవాదుల పైన ఇలాంటివి ఎన్నో చీప్ ట్రిక్స్ ప్రతిసారి చేస్తున్నాడని ప్రతిపక్షాలు మరియు వామ పక్షాలు కూడా ఇలాంటి వాదననే చేస్తున్నాయని తెలియపరిచారు

# రాజు కుటుంబానికి ఆర్థిక సాయం.. ధన్యవాదాలు తెలిపిన సిపిఐ



**ఎమ్మిగనూరు రూరల్ మే 15 ప్రభాతవార్త :**

గత 15 సంవత్సరాలుగా ఎంజి పెట్రోల్ బంక్ లో పనిచేస్తూ అనారోగ్యంతో మరణించిన రాజు కుటుంబానికి ఎంజి పెట్రోల్ బంక్ యజమాన్యం రాజు ఇంటివెళ్లి భార్య మంజులకు నాలుగు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. గురువారం సిపిఐ నాయకులు పెట్రోల్ బంక్ యజమానానికి పట్టణ కార్యదర్శి జి రంగన్న మంత్రాలయం తాలూకా కార్యదర్శి భాస్కర్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13 న పెట్రోల్ బంక్ లో పనిచేస్తున్న రాజు మరణించడంతో ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని రాజు మృతదేహంతో సిపిఐ ఆధ్వర్యంలో దాదాపు 5 గంటల పాటు పెట్రోల్ బంక్ నందు నిరసన తెలుపడంతో ఎంజి పెట్రోల్ బంక్ యజమాన్యం స్పందించి రాజు కుటుంబాని కి సహాయం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇవాళ రాజు ఇంటికెళ్లి హామీ నెరవేర్చినందుకు ఎంజి పెట్రోల్ బంక్ యాజమాన్యానికి ధన్యవాదములు. భవిష్యత్తులో రాజు కుటుంబానికి ఏ సహాయం కావాలన్నా సిపిఐ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజి పెట్రోల్ బంక్ మేనేజర్ ఈరన్న, జయరాం, విశ్వనాథ్, సిపిఐ నాయకులు బజారి, మల్లికార్జున గౌడ్, నరసింహ, ఎక్స్ కౌన్సిలర్ మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మద్దికెరలో అంబేడ్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు

**- దేశం గర్వించదగ్గ వ్యక్తి అంబేడ్కర్**


**- సర్పంచ్ సుహాసిని**



**మద్దికెర, మే15, ప్రభాతవార్త;**

మండలకేంద్రమైన మద్దికెరలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో గురువారంనాడు భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుహాసిని మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి విగ్రహాన్ని మండలకేంద్రంలో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి అంబేడ్కర్ అని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, ఎంపీపీ అనితయాదవ్, వివిధశాఖల అధికారులు, గ్రామప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థికి తోటి పూర్వ విద్యార్థులు ఆర్థిక చేయూత..



**ఎమ్మిగనూర్ రూరల్ మే 15 ప్రభాతవార్త :** పూర్వ విద్యార్థికి తోటి పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం చేసిన పట్టణంలోని స్థానిక 18వ వార్డు కు చెందిన క్రిష్ణయ్య కు నందవరం హైస్కూల్ లో చదివిన (198384 బ్యాచ్) గురువారం నందవరం మృత్యుంజయ గౌడ్, హెడ్ కానిస్టేబుల్ యు. భీమన్న, ఉపాధ్యాయులు ఉసేని, డి. విజయ్ కుమార్, ఆర్ టీ సి కండక్టర్ బసవరాజు కలసి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న పూర్వవిధ్యార్థి క్రిష్ణయ్య ఇంటికెళ్ళి పరామర్శించి రూ 22,000/ఆర్థిక సహాయం ను అందజేశారు. అనంతరం క్యాన్సర్ బాధితుడు క్రిష్ణయ్య మాట్లాడుతూ ఇటువంటి పూర్వ విద్యార్థులు, మిత్రులు ఉండటం నా అదృష్టం,వారు చేసిన సహాయం కు చేతులెత్తి నమస్కారం చేస్తున్నానని తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థులు నందవరం మృత్యుంజయ గౌడ్, హెడ్ కానిస్టేబుల్ యు. భీమన్న, ఉపాధ్యాయులు ఉసేని, డి. విజయ్ కుమార్, ఆర్ టీ సి కండక్టర్ బసవరాజు లు మాట్లాడుతూ సహాయం కొరకు ఎదురు చూస్తున్న క్యాన్సర్ బాధితుడు, మా మిత్రుడు క్రిష్ణయ్య కు ఎవరైనా పెద్ద మనసున్న దాతలు సహాయం చేయదలచిన వారు క్యాన్సర్ బాధితుడు క్రిష్ణయ్య ఫోన్ పే నంబర్ 7780236109 కు తమ అమూల్యమైన సహాయం ను అందజేసి చేయూతను ఇవ్వవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

**– రుద్రవరం మండల ఎంపీడీఓ భాగ్యలక్ష్మి**



**రుద్రవరం రూరల్, మే15, ప్రభాతవార్త;** మండలంలోని పలు గ్రామాల్లో వేసవి సందర్భంగా తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని రుద్రవరం మండల ఎంపీడీఓ భాగ్యలక్ష్మి అధికారులను ఆదేశించారు. ఆమె గురువారం కోటకొండ కొత్తూరు, ఎల్లావత్తుల, కోటకొండ మరియు చిన్నకంబళూరు గ్రామాల్లో ఉన్నటువంటి ఆర్వో ప్లాంట్లు, తాగునీటి పథకాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని కె.కొత్తూరు, ఎల్లావత్తుల, కోటకొండలోని తాగునీటి పథకాల్లో ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేసి ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలన్నారు. అప్పుడే స్వచ్ఛమైన తాగునీరు అందించడం వల్ల ప్రజలకు ఎలాంటి రోగాలు దరి చేరవన్నారు. అనంతరం సిబ్బందతో సమావేశం ఏర్పాటు చేసి వాహన మిత్ర క్యాంపెయిన్ సర్వే, ప్రతి ఇంటికి సర్వే, ఇంటింటి జీయో టాక్స్ సర్వే, ఆధార్ కార్డుల్లో లేని పిల్లల వివరాలను తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే ఆధార్ నమోదులో వాహనమిత్ర పనితీరు, పీజీఆర్‌ఎస్ ఫీడ్ బ్యాక్, సచివాలయాల ఉద్యోగుల అటెండెన్స్ వివరాలు మొదలైన సర్వేలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు నడుచుకునే విధానం, పద్ధతి వివరాల గురించి తెలియజేశారు. అన్ని రకాల సిబ్బందికి తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల పరిషత్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పుస్తకాలను అపురూపంగా చూసుకోవాలి

**– గ్రంథాలయఅధికారిణి మద్దమ్మ**



**పగిడ్యాల, మే15,ప్రభాతవార్త :** విద్యార్థులు పుస్తకాలను అపురూపంగా చూసుకోవాలనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో గురువారం వేసవి పునశ్చరణ కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయ అధికారిణి మద్దమ్మపుస్తకాల అవశ్యకతను గురించి వివరించారు. ” ఐదువారల నీతికథల పుస్తకంనుంచి "సమయస్ఫూర్తి ” అనే కథను విద్యార్థుల చేత చదివించి భావాన్ని వివరించారు. విద్యార్థులకు జనరల్‌నాలెడ్జిగురించి బి.మల్లేశ్వరరావు టీచర్ వివరించారు. క్యారమ్స్, క్రికెట్ ఆటలు విద్యార్థులు ఆడుకున్నారు. విద్యార్థులకు చాక్‌లెట్లు గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అందజేశారు. ఈకార్యక్రమంలో జెడ్పీపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈనెల 22న కురువ విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ప్రదానం



**కల్లూరు, మే 15, ప్రభాతవార్త :**

ఉమ్మడి కర్నూలు జిల్లాలోని కర్నూలు, నంద్యాలలోని కురువ కులస్తులలో పదవతరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయసంవత్సరం అత్యధికమార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఈనెల 22న ప్రతిభాపురస్కారాలను ప్రదానం చేస్తామని కర్నూలు జిల్లా కురువసంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, అసోసియేట్ అధ్యక్షులు గుడిసెశివన్న, ప్రధాన కార్యదరి ్శ ఎం.కె.రంగస్వామి, మహిళా సంఘం అధ్యక్షురాలు లీలమ్మ, ప్రధాన కార్యదరి ్శ కె.అనితలు గురువారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాడు నాగరాజు పాల్గొని ప్రతిభాపురస్కారాలు, జ్ఞాపికలు, సర్టిఫికెట్లు, నగదు బహుమతిని అందజేస్తారని వారు తెలిపారు. కర్నూలు జిల్లా కేంద్రంలోని పెద్దపాడురోడ్డులో ఉన్న శ్రీభీరప్ప స్వామి దేవాలయ ప్రాంగణం నందు ప్రతిభా పురస్కారాల ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 22న ఉదయం పదిగంటలకు విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరుకాలని వారు కోరారు.

# రుద్రవరం మండలంలో.. భారీ వర్షం..!

- పిడుగుపాటుకు భారీ వృక్షం బలి
- కొండమాయపల్లెలో జలమయమైన ఎస్సీ కాలనీ
- తడిసి ముద్దయిన వరి, మొక్కజొన్న, మినుము పంటలు
- నేలరాలిన మామిడి....
- చిన్నకంబలూరు గ్రామంలో విరగపడిన భారీగా వృక్షం
- మండలంలో రూ.కోటికి పైగానే నష్టం





**రుద్రవరం రూరల్, మే15, ప్రభాతవార్త;** అకాల వర్షం రైతులను అతలాకుతలం చేసింది. చేతికొచ్చిన వరి, మొక్కజొన్న, మినుము పంటలు పూర్తిగా తడిచి ముద్ద య్యాయి. ఉన్నట్లుండి బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం తెల్లవారుజాము వరకు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కొండమాయపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీలో వర్షపునీరు నిలిచి ఇళ్లల్లోకి వెళ్లింది. దీంతో కాలనీవాసులు చాలా ఇబ్బందులు పడ్డారు. మండలంలో సుమారు రూ.కోటికి పైగా నష్టం వాటిల్లినట్లు రైతులు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే..... మండలంలోని ఆయా గ్రామాల్లో కురిసిన భారీ వర్షానికి అటు రైతులు, ఇటు కాలనీల ప్రజలు భారీగా నష్టపోయినట్లు చెబుతున్నారు. దీంతో మండలంలో సుమారు 5 సెం.మీ.కు పైగానే వర్షం నమోదైనట్లు అధికారుల రికార్డులు వెల్లడిస్తున్నాయి. గురువారం తెల్లవారు జాము వరకు మండలంలో భారీగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. దీంతో రెడ్డిపల్లె గ్రామ సమీపంలోని సుంకేసులజాతికి చెందిన భారీ వృక్షంపై పిడుగుపడి కోతకు గురయ్యింది. అలాగే చిన్నకంబలూరు నిత్యం రద్దీగా ఉండే ఆర్అండ్‌బి రహదారిలో భారీ వృక్షం కూలింది. దీంతో ప్రయాణికులకు సుమారు 5 గంటల పాటు ప్రయాణానికి ఇబ్బంది కలిగింది. కొండమాయపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీలో మోకాళ్లలోతు వర్షపునీరు చేరి ఇళ్లల్లోకి వెళ్లింది. దీంతో కాలనీ మొత్తం జలమయమయ్యింది. కోసి ఆరబెట్టిన మొక్కజొన్న, మినుము, వరి సుమారు వంద ఎకరాలకు పైగానే ధాన్యం తడిచి ముద్దయ్యింది. వంద ఎకరాల్లో ఉన్నటువంటి మామిడితోట వీచిన పెనుగాలులకు రాలిపోయింది. భారీ వర్షం, పెనుగాలుల ధాటికి మండలంలో వందలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు రైతులు వాపోతున్నారు. మండలంలో వర్షం కారణంగా సుమారు రూ.కోటికి పైగా నష్టం వాటిల్లినట్లు రైతులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పంటలు నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి, ఇబ్బందులను పడుతున్న ప్రజల వివరాలను తెలుసుకుని నష్టపరిహారం అందించాలన్నారు.



# నూతన రథంపై చెన్నకేశవుడి రథోత్సవం..!

- రథాన్ని లాగేందుకు భక్తులు పోటీ
- శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామికి చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు
- భారీగా తరలివచ్చిన భక్తులు



**అవుకు, మే 15, ప్రభాతవార్తః** అవుకు మండలంలోని గురువారం శ్రీభూలక్ష్మీచెన్నకేశవ రథోత్సవ కార్యక్రమం అశేష జనవాహిణి మధ్య కన్నులపండుగగాజరిగింది. ప్రతి ఏడాది వైశాఖ బహుళతదియ రోజున శ్రీభూలక్ష్మీ చెన్నకేశవస్వామి ఉత్సవ మూర్తులను ఆలయం నుంచి రథంపై కొలువు ఉంచి అర్చకులు విశేష పూజలునిర్వహించి రథోత్సవ కార్యక్రమం మొదలుపెట్టారు. బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండల వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని చెన్నకేశవస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. మేళతాళాల నడుమ డప్పుల చప్పుడుతో భాజభజంత్రీల నడుమ రథోత్సవ కార్యక్రమం సాగింది. రథోత్సవంలో భక్తులు భారీగా పాల్గొని నూతన రథాన్ని లాగడానికి ముందుకు వచ్చారు. లాగుతున్న సమయంలో జై చెన్నకేశవ జైజై చెన్నకేశవ అంటూ స్వామి నామాలతో వెంకటేశ్వరస్వామి గోవింద నామస్మరణలతో పురవీధులు మారుమోగాయి. రథం ముందుకు సాగేంతసేపు భక్తులు భక్తి పరవశంతో మునిగిపోయారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని రథచక్రాల వద్ద టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. రథోత్సవంకు ముందు వేదపండితులతో యజ్ఞహోమాలు నిర్వహించారు. అలాగే ప్రత్యేకంగా కేరళ డప్పులు సాంస్కృతిక కార్యక్రమాల స్వామివారి నూతన రథోత్సవం కోలాహాలంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈకార్యక్రమాన్ని తిలకించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బనగానపల్లె సిఐ, ఎస్ఐ, అవుకు ఎస్ఐ రాజారెడ్డి బందోబస్తు నిర్వహించారు. ఈకార్యక్రమంలో అవుకు ముఖ్యనాయకులు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి, చల్లా సూర్య ప్రకాష్‌రెడ్డి, చల్లా రాజశేఖర్‌రెడ్డి, చల్లా రఘునాధ్‌రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గ్రామ ప్రజలు చల్లా అభిమానులు పాల్గొన్నారు.




## నాటు సారాయి బట్టీలు ధ్వంసం



**ఆదోని మే 15 ప్రభాతవార్త :** పట్టణ చివరలోని రణమండల కొండల చుట్టూ గల సింగరాజుమల్ల కొండలలో, తాయమ్మ బైలులో మరియు సముద్రపు కుంట ప్రాంతాలలో నాటు సారాయి తయారు చేస్తున్న 09 మంది ముద్దాయిల ను అరెస్టు చేసి 80 లీటర్ల నాటుసారాయి పట్టివేత మరియు 6000 లీటర్ల బెల్లం ఊట ధ్వంశం చేసిన వన్ టౌన్ శ్రీ రామ్, తెలిపారు కర్నూలు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు శ్రీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు, ఆదోని ఎస్డిపిఓ ఎం. హేమ లత వారి పర్యవేక్షణలో ఆదోని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు అయిన కే. శ్రీ రామ్ మరియు వారి సిబ్బంది గత 10 రోజులుగా, ఆదోని టౌన్ లోని రణమండల కొండల పై బాగంలో గల సముద్రపు కుంట ప్రాంతం లో, ఇస్వి గ్రామము కు వెళ్ళు దారిలో గల తాయమ్మ బైలు ప్రాంతం లో, రణమండల కొండ వెనుక బాగం లో గల సింగరాజు మల్ల కొండ ప్రాంతాలలో ప్రతిదినము ఉదయము 05.00 గంటల నుంచి ఏకదాటిగా దాడులు నిర్వహించి అక్రమంగా నాటు సారాయి తయారు చేస్తున్న 09 మంది ముద్దాయులను అరెస్టు చేసి వారి నుంచి 80 లీటర్ల నాటు సారాయి ని స్వాదీనము లోనికి తీసుకోవడమే కాకుండా, దాదాపు 30 ప్లాస్టిక్ మరియు ఇనుప డ్రమ్ములలో గల సుమారు 6000 లీటర్ల బెల్లం ఊటను పారబోసి డ్రమ్ములను మరియు బట్టీలను ధ్వంశం చేసి కేసులు నమోదు చేయడమైనది.అరెస్టు కాబడిన ముద్దాయులను రిమాండుకు పంపడం జరిగిందని తెలిపారు

## శ్రీశైలంలో పారిశుధ్యస్వచ్ఛసేవా కార్యక్రమం



**శ్రీశైలంప్రాజెక్టు,మే15,ప్రబాతవార్త** శ్రీశైలక్షేత్రంలో పారిశుధ్య కార్యక్రమానికై క్షేత్రపరిదిని 6జోన్లు మరియు 11 సెక్టార్లుగా,66 ప్రదేశాలుగా విభజన చేసి గురువారం నాడు పారిశుద్య స్వచ్ఛసేవా కార్యక్రమంను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని క్షేత్రంలోని పలు ప్రధాన రహాదారులు, ఆరుబయలు ప్రదేశాలు మొదలన బోట్ల ఈ పారిశుధ్య కార్యక్రమం నిర్వహించబడింది.ఈ పారిశుద్య కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు గాను ప్రతి జోన్‌కు కూడా దేవస్థానం యూనిట్ అధికారులను, పర్యవేక్షకులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగింది.అదే విధంగా ఆయా జోన్లలో పలువురు సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి.దాదాపు అన్ని విబాగాల సిబ్బంది కూడా ఈ ప్రత్యేక విధులను కేటాయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాస్థానం పలువురు అధికారులు,సిబ్బంది,శివసేవకులు తదితరులు పాల్గోన్నారు.

## డాక్టర్ చంద్రశేఖర్ వి సి కలిసిన పీహెచ్సీ స్టాఫ్ నర్సస్



**కర్నూల్ హాస్పిటల్ మే 15 ప్రభాతవార్త** ఈరోజు విసి గారైన మన చంద్రశేఖర్ సార్ కలిసి మన పీహెచ్సీ సమస్యల గురించి, నర్సింగ్ డైరెక్టరేట్ గురించి,మరియు కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్ ల రెగ్యులరైజేషన్ గురించి మాట్లాడడం జరిగింది, అందుకు సార్ సానుకూలంగా స్పందించారు,మరల కలిసినప్పుడు వినతి పత్రాన్ని ఇవ్వడి అని అన్నారు

## పేదలకు భరోసాగా సిఎం రిలీఫ్ ఫండ్

- ఎమ్మెల్యే బుడ్డా

**వెలుగోడు, మే 15, ప్రభాతవార్తః** పేదలకు భరోసాగా సిఎం రిలీఫ్ నిలుస్తుందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే స్వగ్రామం వెల్పునూరు గ్రామంలో నియోజకవర్గానికి చెందిన 35 మంది వివిధ అనారోగ్యకారణాలతో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధి కోసం ధరఖాస్తు చేసుకోగా మంజూరైన 16,23,711ల విలువైన చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ వైద్యపరంగా అపదలో ఉన్నవారికి సకలంలో చికిత్సకోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు, పార్టీలకతీతంగా కేవలం అర్హతే అధారంగా సిఎం రిలీఫ్ ఫండ్‌లు అందిస్తున్నారన్నారు. ఈసందర్భంగా చెక్కులు అందుకున్న వారు ఆమట్లాడుతూ వైద్య సహాయం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందించిన నిధులు తమకు అందేలా కృషిచేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## స్మార్ట్ స్ట్రీట్‌ల ఏర్పాటుకు చర్యలు

: మున్సిపల్ కమిషనర్ బేబి



**నందికొట్కూరుటౌన్, మే 15, ప్రభాతవార్త :** నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా స్మార్ట్ స్ట్రీట్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ బేబి గురువారం తెలిపారు. స్మార్ట్ స్ట్రీట్‌ల ఏర్పాటు సందర్భంగా సంక్షేమ కార్యదర్శుల ద్వారా పట్టణంలో వీధి వ్యాపారం చేసుకుంటున్న వారి వివరాలు సేకరించి సర్వే చేయనున్నారన్నారు. వీధి వ్యాపారం చేసుకునే వారంతా సంక్షేమ కార్యదర్శులకు సహకరించి సర్వేలో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణతో పాటు వీధి వ్యాపారుల సంక్షేమానికి ఈ స్మార్ట్ సిటీలు ఎంతగానో తోడ్పడుతాయన్నారు. ఈనెల 19వ తేదీ వరకు ఈ సర్వే కొనసాగుతుందన్నారు. స్మార్ట్ సిటీలో పేర్లు నమోదు చేసుకున్న వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డుతో పాటు వెండింగ్ సర్టిఫికెట్లు అందజేస్తామని, ఈ అవకాశాన్ని వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ బేబి సూచించారు.

## తెదేపా మినీ మహానాడుకు ఆహ్వానం.



**ఎమ్మిగనూరు రూరల్ మే 15 ప్రభాతవార్త :** రేపు మంగళవారం జరగబోయే తెదేపా మినీ మహానాడు కార్యక్రమాని ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని కుర్నీ కళ్యాణ మండపము నందు రాష్ట్ర తెదేపా పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మిగనూర్ నియోజకవర్గపు మినీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సారధులు(రేశీశీ ),బూత్ కన్వీనర్లు,బూత్ ఇన్చార్జులు, మాజీ మండల, పట్టణ కమిటీ సభ్యులు, తప్పక హాజరై ఈ మినీ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.

## యువకుడు ఆత్మహత్య..



**తుమ్మిగనూరు(కోసిగి), మే 15, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తుమ్మిగనూరు గ్రామానికి చెందిన తలారి బోయ నాగరాజు(28) అనే యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.. గ్రామానికి చెందిన తలారి నాగరాజుకు గత కొద్ది రోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్నట్లు కుటుంబీకులు తెలిపారు..కాగా రెండు రోజుల క్రితంతన భార్య చెల్లెలు వివాహానికి వెళ్లి తిరిగి వచ్చిన నాగరాజుకు బుధవారం రాత్రి విపరీతమైన కడుపు నొప్పి రావడంతో భరించలేక రాత్రి వేళ తుంగభద్రనది సమీపంలో ఉన్న ఒక షెడ్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు..గురువారం ఉదయం గ్రామస్తులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతోఎస్ఐ హనుమంతరెడ్డి కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆదోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.. కాగా మృతుడు నాగరాజకు భార్యనాగమ్మతో పాటు ఇద్దరు మగ, ఒక ఆడపిల్ల ఉన్నట్లు కుటుంబీకులు తెలిపారు.. మృతుడు నాగరాజు గ్రామ సమీపంలో ఉంటున్న చేపల చెరువులలో పనిచేసేవాడని తెలిపారు..

## సంక్షేమ కార్యదర్శుల సర్వేలో నమోదు చేసుకోవాలి



**నందికొట్కూరు,మే 15,ప్రభాతవార్త:** నందికొట్కూరు పట్టణంలో వీధి వ్యాపారం చేసుకుంటున్న వారందరూ సంక్షేమ కార్యదర్శుల ద్వారా చేపట్టిన సర్వేలో నమోదు చేసుకోవాలని పట్టణ మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా వీధి వ్యాపారుల కోసం స్మార్ట్ స్ట్రీట్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, అందులో వీధి వ్యాపారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డు, వెండింగ్ సర్టిఫికెట్ ఇవ్వడంం జరుగుతుందన్నారు. ఈ నెల 13 నుండి 19 వరకు సర్వే జరుగుతుందని, వీధి వ్యాపారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాల కోసం స్తానిక సచివాలయంలో సంక్షేమ కార్యదర్శిని సంప్రదించాలని కమీషనర్ తెలిపారు.

## రాష్ట్ర కార్మీక శాఖ సంక్షేమ కమిటీ చైర్మన్‌కు సన్మానం



**ఆలూరు,మే 15,ప్రభాతవార్త:** ఇటీవలే రాష్ట్ర కార్మీక శాఖ సంక్షేమ కమిటీ చైర్మన్ మరియు అనంతపురం జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్‌ను ఆలూరు యాదవ సంఘం నాయకులు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రాంనాథ్‌యాదవ్, మాజీ ఎంపిపి కృష్ణయాదవ్,మండల కన్వీనర్ అశోక్‌యాదవవ్,రాముయాదవ్‌లు ఆయన మర్యాద పూర్వకంగా కలిసి శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు తెలుగుదేశం పార్టీలోనే బీసిలకు సముచిత స్ధానం దక్కుతుందని అందుకు నిదర్శనం అనంతపురం జిల్లాలో వెంకటశివుడుకి కార్మీకశాఖ సంక్షేమ కమిటీ చైర్మన్, కర్నూలు జిల్లాలో జిల్లా కెడిసిఎంఎస్ చైర్మన్‌గా ప్యాపిలి నాగేశ్వరరావుకు పదవులు దక్కాయని వారు హర్షం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో టిడిపి జాతీయ అధ్యక్షుడు సి.ఎ.చంద్రబాబు నాయుడు కర్నూలు పర్యటన, మంత్రి లోకేష్ బాబు గుత్తి పర్యటనకు వస్తున్నారని దానిని విజయవంతం చేద్దామని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత అధ్యక్షుడు రాఘవేంద్రయాదవ్, విద్యా కమిటీ చైర్మన్ రామకృష్ణ,చంద్రమోహన్,అంజి తదితరులు పాల్గొన్నారు.

# క్యాంటీన్ వ్యవహారంపై స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్..



**కర్నూల్ హాస్పిటల్ మే 15 ప్రభాతవార్త** కర్నూల్ మెడికల్ కాలేజీలోని క్యాంటీన్ వ్యవహారము రోజురోజు చర్చనీ యాంశం కావడంతో క్యాంటీన్ వ్యవహారంపై చర్చించేందుకు మెడికల్ కాలేజీలోని అన్ని విభాగాలు అధిపతి అధిపతులు ఫ్యాకల్టీ సిబ్బందితో శుక్రవారం కౌన్సిల్ హాలల్ యందు స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్ నిర్వహిస్తున్నామని అందులో అందరి అభిప్రాయాలు తీసుకుని డి .యం.ఈ దృష్టికి నివేదిస్తామని పై అధికారుల ఆదేశాలతో తదుపరి చర్యలు తీసుకుంటామని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వాస్తవంగా క్యాంటీన్ వ్యవహారం గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ అంతర్గత వ్యవహారమని అయితే ఈ అంశము తరచూ వివాదంశంగా ఉండటం కరెక్ట్ కాదని, పోలీస్ శాఖ కూడా ఈ అంశంపై విచారణ జరిపించవలసిందిగా కోరడం జరిగిందని ఆమె తెలిపారు.

# నీటిపథకాల నిర్మాణాలు, ఎత్తిపోతలపథకాలపై ప్రభుత్వం దృష్టి సారించాలి

- రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జాదశరథరామిరెడ్డి



**నంద్యాల, మే 15, ప్రభాతవార్త ప్రతినిధి** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు సిదేశ్వరం అలుగునిర్మాణం, గుండ్రేవుల రిజర్వాయరు, వేదవతి ఎత్తిపోతలపథకాలపై ప్రభుత్వం కార్యాచరణ చేయకపోవడం వల్ల రాయసీమ సమాజం తీవ్ర ఆవేదనలో ఉందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జాదశరథరామిరెడ్డి అన్నారు. సిద్దేశ్వరం అలుగు 9వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 31న సంగమేశ్వరంలో నిర్వహించే ప్రజాబహిరంగసభ విజయవంతంలో భాగంగా గురువారం నంద్యాలసమితి కార్యాలయంలో గోడపత్రికలను సమితి కార్యవర్గసభ్యులు విడుదల చేశారు. ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ 2009లో వచ్చిన వరదల ప్రభావంతో శ్రీశైలం రిజర్వాయరు దగ్గర భారీ గొయ్యి ఏర్పడి ప్రాజెక్టు భద్రతపై భయాందోళనలు వ్యక్తమవుతున్నాయన్నారు. రాయలసీమకు జరగుతున్న అన్యాయాలు, వివక్షతలపై ఈనెల 31న సంగమేశ్వరంలో జరిగే ప్రజా బహిరంగసభలో ప్రభుత్వతీరును ఎండగడతామన్నారు. కృష్ణాజలాల నిర్వహణకు కీలకమైన శ్రీశైలం ప్రాజెక్టు ఉన్న కర్నూలు జిల్లాలో కృష్ణానది యాజమాన్యం బోర్డుకార్యాలయం ఏర్పాటుచేయకుండ అమరావతికి తరలించడం సమంజసం కాదన్నారు. వీటిని పట్టించుకోకుండ అమరావతి ఏర్పాటుకు అడుగులు వేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాయలసీమ అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టుల క్షేత్రస్థాయి స్థితిగతులపై చర్చించడానికి రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు చొరవ చూపాలని, రాయలసీమ రైతు సంఘాలతో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌ను ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈనేపథ్యంలో ఈనె31న సంగమేశ్వరంలో నిర్వహిస్తున్న ప్రజా బహిరంగసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వైయన్.రెడ్డి, న్యాయవాది అసదుల్లా, నిట్టూరు సుధాకర్‌రావు, భాస్కరరెడ్డి, కొమ్మాశ్రీహరి, కృష్ణమోహన్‌రెడ్డి, పట్నంరాముడు, జానోజాగో కన్వీనర్ మహబుబ్‌బాష, రాఘవేంద్రగౌడ్, నరసింహులు, మహమ్మద్ పర్వేజ్, తదితరులు పాల్గొన్నారు.

## 19న గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక

- ఎన్నికకు వార్డు సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలి
- పంచాయతీ కార్యదర్శి శివకుమార్

**మద్దికెర, మే15, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలో ఈనెల 19వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉప సర్పంచ్ ఎన్నిక ఉంటుందని పంచాయతీ కార్యదర్శి శివకుమార్ గురువారం తెలిపారు. ఈ కార్యక్రమానికి వార్డు సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు. గత ఉప సర్పంచ్ ప్రమీలమ్మ రెండు నెలల క్రితం రాజీనామా చేయడంతో ఎన్నిక ప్రక్రియ చేపడుతున్నట్లు చెప్పారు.

